# (న్యూ)స్ప్రింట్ గోల!

అనూరాధ సర్రాజు

**ఉన్నట్లుండి దేశంలో న్యూస్ ప్రింట్ కొరత దారుణంగా వచ్చేసింది.**

**దినపత్రికలు వారపత్రికలుగానూ వారపత్రికలు మాస పత్రికలుగానూ అయిపోయే తరుణం ఆసన్నమైంది.**

నిన్నమొన్నటిదాక తొంభై పైసలున్న దినపత్రిక రెండు రూపాయలైంది. న్యూస్ ప్రింటుని బ్లాకులో కొని అచ్చేస్తూ ఆ నష్టాన్ని పూడ్చలేక అదనంగా ఇంకో రూపాయి పెంచి కూర్చున్న దినపత్రికోటి పదమూడో రోజునే దినం పెట్టించుకుంది.

చెత్తనుంచే గదా న్యూస్‌ప్రింటు వచ్చేది! మరి భారతదేశంలోచెత్త సమృద్ధిగా వుందిగదా! ఇదేం చోద్యమబ్బా! అని ఇరుగుపొరుగుదేశాలు ముక్కున వేలేసుకున్నాయి.

వెల పెంచేసి పత్రిక కొనే నాథుడులేక మూలపడివున్న పత్రికని చూసి మిగతా పత్రికలు వాళ్ళు మాత్రం ఆ తప్పుడు పని చేయకూడదని నిశ్చయించుకున్నారు. అందుకని వాళ్ళ కోటాకు సరిపడా వచ్చిన ప్రింటును అచ్చు వెయ్యడం మొదలెట్టారు.

నాలుగు పేజీలు మాత్రమే! అయితే వెల మామూలే? మేటరు తక్కువుండటంతో పాఠకులు నిరాశ చెందినా సర్దుకుపోయే గుణం జాస్తిగా వున్న సగటు భారతీయుడు ఆ కాస్త మేటరులోనే అర్థాలూ, గూఢార్థాలూ వెతుక్కుని తృప్తిపడసాగాడు.

రామాయణం సీరియల్ అయిపోయింది గనుక బతికిపోయాం. లేకపోతే కట్టె కొట్టె తెచ్చె అని మూడు ముక్కల్లో అనువాదం ప్రచురించి వుండేవారు అని కూడా కొంతమంది అనుకున్నారు.

ఓ కొంటె పత్రిక తన న్యూస్‌ప్రింటు కష్టాలను పదిమంది (పాఠకుల)కి చెప్పుకోవడానికి ఇష్టపడని అభిమాన ధనురాలై మహాభారతం అనువాదం నాలుగు పేజీల అనుబంధం ప్రచురించడం మానేసి "భలేవారే! మహాభారతం తెలీని ఇండియన్ ఎవరున్నారండీ! చెప్పిన కథేమళ్ళీ చెబితే బోర్ కొట్టదూ! అందుకని ఆపు చేస్తున్నాం! అయితే ఓ సలహా! వింటే భారతం వినాలి, తింటే గారెలు తినాలి అన్నారుగా బట్టి, గారెలు తయారు చేయడానికి న్యూస్‌ప్రింటు అవసరం లేదు గనుక ప్రతి ఆదివారం ఉదయాన్నే గారెలు చేసుకు తినండి" అని ప్రచురించింది.

రోజురోజుకీ పత్రికల సైజు క్షీణించి పోతోందని ఇలా కొన్నాళ్ళు పోతే దినపత్రికలు కరపత్రాలుగా మారినా ఆశ్చర్య పోనవసరంలేదని ప్రతిపక్ష రాష్ట్రాలన్నీ కేంద్రాన్ని దుయ్యబట్టాయి. అధికార పార్టీ రాజ్యమేలుతున్న రాష్ట్రాలన్నీ కేంద్రంతో తగవుపెట్టుకోలేవు కాబట్టి "దిసీజ్ టూ మచ్" అని మాత్రం అన్నాయి గంభీరంగా!

ఇక కేంద్రం విషయం చెప్పనే అక్కర్లేదు. ఇక్కడ చేంతాడంత ప్రసంగాలు చేస్తే క్లుప్తంగా "....." ఇలా అన్నారు" అని పత్రికలు రాస్తోంటే (తెలుగు) గంగ వెర్రులెత్తుతోంది. ఎంత డబ్బయినా సరే విదేశాల నుంచి న్యూస్‌ప్రింటు దిగుమతి చేసుకోవాలంటే రిజర్వుబ్యాంకు ఒప్పుకోవడంలేదు. కొన్ని వందల మిలియన్ల ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఇలా న్యూస్‌ప్రింటుకోసం ఖర్చెడితే దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం నాశనం కావొచ్చని వాదిస్తోంది. అంత డబ్బు పెట్టి విదేశాల నుండి తెచ్చిన న్యూస్‌ప్రింటుని పత్రికలవాళ్ళకి అమ్మలేం గదా! వాళ్ళు ఎక్కువ ధర పెట్టి కొంటే పత్రికల వెల పెంచాలి. అసలే దారిద్ర్య రేఖకు బోలెడు దిగువన వున్న భారతీయుడు అంత డబ్బు పెట్టి కొనడం దుర్లభం.... మళ్ళీ మామూలే! భూమి గుండ్రం.....

ఇలా సెంట్రల్ మినిష్టర్లు డాంబిక ప్రకటనలు నమ్మినట్లు పబ్లిగ్గా నటించి ఒకటి రెండేళ్ళు ఓపిగ్గా ఎదురు చూశాయి పత్రికలు. న్యూస్‌ప్రింటు మళ్ళీ సజావుగా సప్లయి అవుతుందని. లాభం లేకపోయేసరికి చాలా పత్రికలు మూత పడ్డాయి.

'గోల' పత్రికాఫీసు సిబ్బంది పనులన్నీ కట్టిపెట్టి ప్రొప్రయిటర్స్ క్యాబిన్ దగ్గర గుమిగూడారు. అన్ని పత్రికలూ ఆగిపోయినా ఈ పత్రిక ఒకటే రోజుకి వెయ్యి కాపీలు వేస్తూ "ది లార్జెస్ట్ సర్క్యులేటెడ్ డైలీ ఇన్ ఇండియా" అని హెడ్డింగ్‌లో వేసుకుంటోంది.

**హాస్యకథల పోటీలో మొదటి బహుమతి పొందిన కథ**

రేపట్నుంచి అదికూడా ఆగిపోతుందని పుకారుపుట్టి సిబ్బంది అంతా ఆందోళనగా ప్రొప్రయిటర్స్ రాకకోసం నిరీక్షిస్తున్నారు.

'గోల' పత్రికను నలుగురు యజమానులు జె. గోల అమృతానంద, జె.జె. ముకుంద, ఎస్. పరమానంద, ఎల్.గోవింద. నలుగురూ ఘటికులే! వ్యాపారం ఉత్సాహంతోనే చేస్తున్నారు. నలుగురూ ఓ నెల తేడాతో పుట్టారు. పుట్టడీ,



వుండేది ఒకటిగా ఇకటిగా పక్కపక్క ఇళ్ళల్లోనే! నలుగురికీ కామన్‌గా ఓ ఆయా వుండేదట. ఆమే నలుగురికీ పాలుపట్టి పెంచి పెద్ద చేసిందట. వాళ్ళు నలుగురూ పెరిగి పెద్దవాళ్ళై గోల పత్రిక పెట్టి ఆవిధంగా ఆ ఆయా రుణం తీర్చుకున్నారు.

ప్రొప్రయిటర్లు నలుగురూ బయటకు వచ్చి డెయిలీ మూసివేయక తప్పడం లేదని, అయితే , మిగతా పత్రికల వాళ్ళలాగా తమ సిబ్బందిని అనాథలాంగా వదిలేయడం తమకు ఇష్టంలేదని, కనుక ఈ పేపరు సంక్షోభం తీరేదాకా నెలనెలా సగం జీతం చెల్లిస్తామని ప్రకటించారు. సిబ్బంది ఆనందంతో హర్షధ్వానాలు చేశారు. అయితే సాహిత్య లోకానికే మణిపూసని అనుకుంటున్న గోల వారపత్రిక మాత్రం ఎన్నికష్టనష్టాలకోర్చయినా నడుపుతామని, అందుకు సిబ్బంది అంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రముఖ సాహిత్యకారులు, కవులూ, రచయితలూ అందరూ కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామని వాగ్దానాలు చేశారని హర్షం వెలిబుచ్చారు ప్రొప్రయిటర్లు.

"సార్! మరి వారపత్రిక్కి మాత్రం న్యూస్ ప్రింటు కావొద్దా!" అడిగాడో సీనియర్ ఉద్యోగి.

ప్రొప్రయిటర్లు చిరునవ్వు నవ్వి "పత్రిక నడుపుతామన్నాంగానీ ప్రింటు చేస్తాం అనలేదుగా!" అని తమ పథకం సిబ్బందికి వివరించడం మొదలెట్టారు. అంతా చెవులప్పగించి వింటున్నారు.

* * *

తెల్లవారు ఝామునే కాలింగ్‌బెల్ మోగింది.

కోదండరామయ్య తల్లి కోడల్ని లేపేసింది. "ఒసేవ్! కాత్యాయనీ? పాలాడొచ్చినట్లున్నాడు, గిన్నెపట్టు" అని. కాత్యాయిని ఆవులిస్తూ, కళ్ళునులుముకుంటూ తలుపు తీసి గిన్నె పట్టింది. గుమ్మం అవతలం శాస్త్రి గిన్నె చూసి కొంచెం కంగారు పడినా, వెంటనే సర్దుకుని చిరునవ్వు నవ్వింది. కాత్యాయినికి క్షణంలో నిద్రమత్తు వదిలిపోయింది.

ఎదురుగా వున్నది చిరంజీవి. వెంటనే లోపలకు వచ్చి భర్తను లేపింది.

"ఏమండీ మనింటికి చిరంజీవొచ్చాడండీ" అంది ఉద్వేగంగా.

"ప్రొద్దున్నే ఏం పనే వాడికి, ఆఫీసుకొచ్చి కలవమను. వాడి రెండొందలూ వాడి మొహాన పారేస్తానని చెప్పు!" అని కసిరి, మళ్ళీ ముసుగు తన్ని పడుకున్నాడు కోదండం.

"అయ్యో! మీ ఆఫీసులో ఎర్రిపి చిరంజీవి కాదండీ! నిజం చిరంజీవండీ!" అని పిల్లల్ని హడావిడిగా లేపింది. పిల్లలు లేచి నిద్రకళ్ళతోనే గుమ్మం వైపు గుడ్లప్పగించి చూస్తున్నారు.

అత్తగారు ముసుగులోనే "ఆ పాడు సినిమాలకు, అందునా రెండో ఆటలకు వెళ్ళడం, మతులు భ్రమింపడం... రసు మానేదిగాక పిల్లల్నీ చెడగొడుతోంది" అని గొణుక్కుంది.

ఈ లోపల గుమ్మం బయట చిరంజీవి "చూడండమ్మా నేను ఈ వారం 'గోల' వారపత్రిక ముఖ చిత్రాన్ని. పాపం మీ వాళ్ళని డిస్టర్బ్ చేయకండి. మీరూ, పిల్లలూ చూశారుగదా! ఇంకా మా చందాదారుల లిస్టులో చాలా ఇళ్ళని కవర్ చేయాలి. వస్తానమ్మా" అంటూ హడావిడిగా వెళ్ళిపోయాడు.

ఆవిడ అయోమయంగా తలుపేసి లోపలికి వచ్చి వంటిల్లు చేరుతోంటే మళ్ళీ బెల్లు మోగింది. పని మనిషి కాబోలు అని తలుపుతీసింది. బయట ఓ మనిషి కొంచెం పొట్టిగా టక్ చేసుకుని వున్నాడు. ఎక్కడో చూసినట్లుందే ఇతన్ని! అనుకుంది కాత్యాయిని.

"కోదండరామయ్యగారిల్లు ఇదేనాండీ!" అని అడిగాడాయన. "అవునండీ, ఇంకా నిద్రలేవలా, లేవమంటారా!" అంది.

"అక్కర్లేదమ్మా... కొంచెం టేపురికార్డరు ఇలా యివ్వండని హాల్లోకి వచ్చి చనువుగా ఒక క్యాసెట్టు తీసి "ఇది బ్లాంక్ కేసెట్టేనా!. అని అడిగాడు. అవునని తలూపింది. ఇంతలో పెద్దపిల్లవచ్చి అతన్ని వింతగా చూసి "హై రచయిత తిక్కారావ్" అని కెవ్వుమంది.

అతడు నవ్వి కేసెట్ వేసి, గొంతు సవరించి సంక్షిప్తంగా జరిగిన కథ చెప్పి, సీరియల్ చెప్పడం ప్రారంభించాడు.

క్షణిక్ "భూహారికా! దూకక తప్పదు" అన్నాడు.

అతని స్వర ప్రేరక మాధురీ తలుక్షిత విగ్రాత స్వేరక ప్రభావిత కుసుమ వలయాలు మిస్ భూహారిక కర్ణ మండలాలను విస్ఫోటింపగా ఆమె కెవ్వున అరిచింది.

"వద్దు! క్షణిక్! వద్దు. నా పయ్యెద చాటున దాచివుంచిన క్యాప్స్యూల్ నీ కాలర్‌లో ఇరుక్కుంది. అది తెలీక నువ్వు ఇరవై అడుగుల అగాధాన్ని ఒక్క దూకులో దూకడానికి వుద్యుక్తుడవుతున్నావ్! క్యాప్స్యూల్ నీ మీద పడ్డా నువ్వు క్యాప్స్యూల్ మీద పడ్డా జరిగే పరిణామం. ..."

క్షణిక్ నిర్లిప్తంగా అన్నాడు "తెలుసు నాకు, భూగోళం బద్దలవుతుంది.

"అయ్యో క్షణిక్! నీకు చెమట పడుతోంది. ఒక్క చెమట బిందువులో ఆ క్యాప్స్యూల్ కరిగిందంటే కొన్ని వేల క్యాప్స్యూల్స్ పుట్టుకొచ్చి ఈ విశ్వాన్నే దగ్ధం చేస్తాయి"

అప్పటికే ఆలస్యం అయింది.

క్షణిక్ దూకేశాడు.

భూహారిక చేతుల్లో మొహం కప్పుకుని రోదిస్తోంది.

వాళ్ళిద్దరూ కలలో కూడా వూహించనిది అప్పుడు జరిగింది.

(సశేషం)

రికార్డర్ ఆఫ్ చేసి "మీరేం అనుకోకపోతే... ఈ వారం సీరియల్ మాటర్ ఈ టేపులో వుంది. మీ ఇంట్లో అంతా విన్నాక ఈ వీధిలోనే వున్న జి. నక్కుబాయి గారికీ, శ్రీ చింతల పాపారావుగారికీ, మిస్ రోజీ అండ్ గ్లాడ్ స్టోన్ గార్లకీ ఒకసారి వినిపిస్తారా!" అడిగాడు.

"అయ్యో అదెంత భాగ్యం! కాస్త కాఫీ తీసుకెళ్ళండి"

'దాందేముందమ్మా! ఇంకా చాలా వీధులు తిరగాలి" అని లేచి బయటకు నడిచాడు రచయిత తిక్కారావ్.

పెద్దపిల్ల బయటకు వచ్చి "అంకుల్. .. అప్పుడు జరిగిందది అన్నారే ఏం జరిగింది?" అడిగింది కుతూహలంగా.

అతను చిరునవ్వు నవ్వి "మళ్ళీ వచ్చేవారం వస్తాను గదమ్మా. అంతవరకూ ఓపిక పట్టు" అని వెళ్ళిపోయాడు.

ఆ పిల్ల అతను వెళ్ళిపోయేదాకా అలాగే చూసి లోపలికి వచ్చి తల్లితో చెప్పింది. "అమ్మా, ఎవరో కొత్త మనిషి లాగుంది, వాకిట్లో ముగ్గేస్తుంది" అని.

"లక్ష్మి కేమయింది? నిన్న ఒంట్లో బాగాలేదంది. పోన్లే... నాగా పెట్టకుండా ఎవర్నో ఒకర్ని పంపింది" అని చీపురుకట్ట తీసుకుని వాకిట్లోకి నడిచింది. కాత్యాయిని ముగ్గుపెడుతున్న ఆమె ప్రక్కనే చీపురు కట్ట పడేసింది." అదేమిటి? కళ్ళాపి జల్లకుండానే ముగ్గువేస్తున్నావు" అని అడిగింది.

చీపురు కట్ట పడిన శబ్దానికి బిత్తరపోయింది ముగ్గేస్తున్నావిడ. లేచి ఇటు తిరిగింది. పనిమనిషిలా లేదు. మెళ్ళో చేంతాడంత బంగారు గొలుసు, కుడిచేతికి ఆరు బంగారు గాజులు. ఎడమ చేతికి రిస్టువాచీ....

"ఎవరు నువ్వు... మీరు?" తడబడుతూ అడిగింది కాత్యాయిని.

"నేను శ్రీమతి ప్రభజాహారిణిని 'గోల'లో వనితావని శీర్షిక నడుపుతున్నాను. సంక్రాంతి సీజన్ కదా! కొత్త ముగ్గులు కొన్ని వేసి చూపిద్దామని..." అని 'వస్తానండీ' అంటూ ముగ్గ బకెట్టు తీసుకుని వడివడిగా రెండిళ్ళవతలకి వెళ్ళిపోయింది.

కాత్యాయనికి విషయం నెమ్మదిగా అర్థమవుతోంది. న్యూస్ ప్రింటు కొరత వల్ల పత్రికవాళ్ళు చందాలన్నీ ఒక్కుమ్మడిగా వాపసు చెయ్యటం కుదరక ఇలా ఏర్పాటు చేశారన్న మాట అనుకుంది. ఏమిటో... ఈ న్యూస్ ప్రింటు కొరత ఎప్పటికి తీరుతుందో ఏమిటో అనుకుంటూ సంచి తీసుకుని ప్రక్క వీధిలోని కూరగాయల షాపుకెళ్ళింది. తిరిగి ఇంటికెళ్లేటికి, నలుగురు వ్యక్తులు ముఖం చిటచిట లాడించుకుంటూ అప్పుడే ఇంట్లోనించి బయటకు వెళ్ళటం కనిపించింది. వాళ్ళను చూడగానే చప్పున కళ్ళు మూసుకుంది కాత్యాయిని. ఎందుకంటే వాళ్ళు నాలు గోచీలు తప్ప పైనించి క్రిందిదాకా నగ్నంగా వున్నారు. ప్రొద్దునే ఈ దర్శనాలేమిటా అని విసుక్కుంది. మళ్ళీ వాళ్ళు సాధు పుంగవులేమో అనుకుని చెంపలు వేసుకుని "ఒక్క నిమిషం ఆగండి" అని లోపలికి వెళ్ళి ఓ పాత్రలో భిక్ష పట్టుకొచ్చింది వేయడానికి, కానీ వాళ్ళ దగ్గర జోలెలు కూడా లేవని, వాళ్ళు సర్వసంగ పరిత్యాగులని గ్రహించింది.

"ఏమిటిది"? అడిగారు వాళ్ళు ఆశ్చర్యంగా, కోపంగా. "భిక్షస్వామి" అంది భక్తిగా.

"మీ పారితోషికం మాకు ముడుతుంది, మేమేం లంచాలకు కక్కుర్తిపడే వాళ్ళం కాదు" అన్నారు వాళ్ళు మొహం ముడుచుకుని.

"పారితోషికమా! ఇంతకీ మీరెవరు? అడిగింది కాత్యాయని అనుమానంగా!




డబ్బు

"వీలునామా వ్రాశానోయ్ ... అందులో మా ఆవిడకు లక్ష, పెద్దాడికి లక్ష, చిన్నదానికి ఓ లక్షా ఇచ్చేశాను..."

"మరింక విచారం దేనికి?"

"ఏం లేదు... అంత డబ్బు సంపాదించటం ఎలాగా అని!"

కశిరెడ్డి రవిశంకర్
(యలమంచిలి)






## హెల్ప్

పుర్ ఫెలో! రాహుల్ రాయ్ 'ప్యార్ కా సాయా' అట్టర్ ఫ్లాప్‌తో డీలా పడిపోయాడు. ఇప్పుడతని చిత్రాలు రిలీజ్‌కు సిద్ధంగా వున్నా బయ్యర్లు భయపడుతున్నారు! 'ఆషికి' హిట్‌తో రాహుల్ బాబు వరసగా పిక్చర్లు సైన్ చేసినందుకు ఇప్పుడు తీరిగ్గా విచారిస్తున్నాడు.

"అనూ అగర్వాల్ సాయం తీసుకో రాహుల్"

నీహారిక




"డాక్టర్... పేషెంట్ ప్రాణం పోయేలా వుంది. ఏం చేయమంటారు?"

"హా?... అయితే వెంటనే ఫీజు వసూలు చెయ్యి క్వేక్." చెప్పాడు డాక్టర్.

శ్రీ శారద (వాడ్రేవుపల్లి)

'గోల' పత్రికకు రెగ్యులర్‌గా కవితలు రాస్తుంటాం! దిగంబర కవులం, పదండయ్యా పోదాం! ఈ బూర్జువా ఇళ్ళల్లోకి వెళ్ళి కవితలు చెప్దాం అని ముందే చెప్పాం ఎడిటర్‌కి ఏంటేనా! గడ్డాలు దువ్వుకుని మరీ బతిమిలాడు. అన్ని శీర్షికలూ ఇంటింటా చేరవెయ్యకపోతే చందాలన్నీ తిరిగి ఇచ్చేయాల్సొందుందట. అలా చేస్తే పత్రికాఫీసు మూసెయ్యాల్సొందట. కొన్నివందల మంది వస్తులుండాల్సొందని సెంటిమెంటు పెట్టి మాకీ వుద్యోగం అప్పజెప్పాడు. అర్థంలేని మనుషులూ... అర్థంలేని ఆలోచనలూ... అన్నాడు ఓ ఎర్రగోచీ ఆయన.

ఇంకో ఆయన గొణుగుతూ అన్నాడు ... అసలు 'బట్టతల'కు వున్న ఎడిటర్లకి మన దిగంబర కవులం కవిత్వాలు రాయొద్దయ్యా అంటే విన్నావా! ఇక పదండి! సాయంత్రానికి రెండొందల ఇళ్ళు పూర్తి చేయాలి ఈ ఏరియాలో! అని నలుగురూ వెళ్ళిపోయారు.

కాత్యాయిని ఇంట్లోకి వెళ్ళేసరికి అంతా కాఫీలు తాగుతున్నారు. "ఇంకా నయం, రేడియో టీవీలు వున్నాయి కాబట్టి దేశంలో ఎవడెలా ఛస్తున్నాడో తెలుస్తోంది. లేకపోతే అంతా అజ్ఞానాంధకారమేగా!" అన్నాడు కోదండం! కాత్యాయినిని చూడగానే "న్యూస్‌ప్రింటు కొరతే అనుకున్నా, బట్టల కొరతకూడా వచ్చినట్లుంది, ఇందాక నలుగురు వచ్చి కవిత్వాలు వినిపించబోయారని" చెప్పబోతోంటే.... "వాళ్ళు మహాకవులు లెండి. ఒకాయన పేరు" 'రో', ఇంకొకాయన పేరు "కీ" వేరొకాయన పేరు 'ఛ' నాలుగో ఆయన పేరు 'ఈ' అంది క్లుప్తంగా!

"అరే! అలాగా నాకు తెలీదు, నేను కవిత్వాలు చదవను గదా! ఎవరో అనుకుని "మా బావిలో ఈ సంవత్సరం పూడిక తియ్యండన్నా" అన్నాడు నొచ్చుకుంటూ కోదండం! టిఫిన్ తిని పిల్లలు స్కూలుకీ, కోదండం ఆఫీసుకీ పోతోంటే మెళ్ళో స్టెతస్కోపు తగిలించుకుని ఒకాయన లోపల కొచ్చాడు. చూస్తేనే డాక్టరని తెలుస్తోంది.

"ఏమేవ్! అమ్మకి ఒంట్లో బావోలేదని చెప్పలేదేం! డాక్టరు గారికి ఫోను చేశావా!" అని అరిచి "రండి" అని కూర్చోబెట్టాడు. కాత్యాయిని వచ్చింది. "అత్తయ్య స్నానం చేస్తున్నారు ఆవిడకి ఒంట్లో నలతగా ఏం లేదే" అంది ఆశ్చర్యంగా!

ఆ డాక్టరు చిర్నవ్వు నవ్వి పిల్లల్ని "స్కూలు కెళ్ళండమ్మా" అని పంపేశాడు. వాళ్ళు టాటా చెప్పి వెళ్ళిపోయారు

వాళ్ళు వెళ్ళగానే " నేను డా. కోలాటం గారి అసిస్టెంటుని. సెక్సు గురించి భయపడేవారికీ, సిగ్గుతో రోగాలు దాచుకునే కుమిలిపోయేవారికి ధైర్యం చెప్పి, వారి అజ్ఞానంతో పోరాటం జరపడమే మా ధ్యేయం! మీరు నెల క్రితం పంపిన సమస్యకు ఈ వారం జవాబు చెప్పటానికి వచ్చాను" అని కాత్యాయిని వైపు తిరిగి "చూడండమ్మా రుతుక్రమానికీ, బహిష్టుకీ" అంటూ మొదలుపెట్టి కోదండంవైపు తిరిగి, "మీరు నిరభ్యంతరంగా హస్తప్రయోగం..." అంటుంటే కోదండం బెంబేలు పడిపోయాడు. "అయ్యో! నేనసలు మీ శీర్షికకు ప్రశ్నలు పంపందే! ఏమే! నువ్వుగానీ ఏమైనా ప్రశ్నలు పంపావా!" అన్నాడు ఉరిమినట్లు. ఆవిడ 'లేదే' అంది.

"మరి డి. మోహన్రాజు ఎవరు" అడిగాడాయన.

"వాడా! వాడు నా మేనల్లుడు లెండి, మొన్న సెలవులకు వచ్చి ఓ నెల వున్నాడు. వాడే పంపి వుంటాడు రెండు ప్రశ్నలూ... అన్నాడు కోదండం.

ఓ! నేను పొరపాటు పడ్డానన్న మాట సరేలెండి! వెళ్ళే ముందు ఓ మాట సెక్సు అంటే బిగదీసుకుపోయి రహస్యంగా మాట్లాడుకునేది అని అపోహపడకండి. "ఇట్స్ సైన్స్ దట్ ఎవ్వరి బడీ షుడ్ నో ఇట్ థరోలీ"! అని సెలవు పుచ్చుకుని వెళ్ళిపోయాడు.

కోదండం నీరసంగా భార్య నడిగాడు "ఇంకా ఎన్ని నెలలు మన చందా!" అని.

"ఇంకా నాలుగు నెలలుందండీ" అంది కాత్యాయిని.

లేచి ఆఫీసుకెళ్తుంటే స్కూలు కెళ్ళిన పిల్లల్లో బాబిగాడు మాత్రం తిరిగొచ్చాడు. "ఏరా! స్కూలుకెళ్ళలేదేం! అక్కయ్యేలేరీ" అడిగాడు కోదండం!

"వాళ్ళందరినీ స్కూలుకి పంపాను. వీడే మరీ చిలిపి వెధవ. వీడి నోట్సు నిండా తప్పులే!!" అని ఓ ఆడకంఠం వినబడింది.

"మీరు".... అడుగుతున్నాడు కోదండం!

"అవునూ! ఇది మీరు వ్రాసిన కార్డేనా! దీన్ని పోస్టులో వేయమని మీ పెద్దమ్మాయి చేతికిచ్చారా!" అడిగిందామె లోపలికొచ్చి కూర్చుంటూ!

"చూడండి, పెద్దవారు మీరే ఇన్ని తప్పులు రాస్తూంటే ఇక పసికూన... వాడెన్ని తప్పులు రాయాలి? మహారాజశ్రీ బావగారికి అన్నారు. 'మహా' అని దీర్ఘం వుండాలి. బావగారికీ లోకికి దీర్ఘం అనవసరం! తర్వాత కామావుండాలి".... 

"ఇంతకీ మీరు"....

"మనం వుత్తరం వ్రాస్తే అచ్చం మనిషి మాట్లాడినట్లు వుండాలి. నేను కాత్యాయిని పెద్దది చిన్న బాబిగాడు 27 మెయిల్లో వస్తున్నాం! ఈ వాక్యం చూడండి. నేను కాత్యాయిని ఇక్కడ పంక్చుయేషన్స్ ఏవి? మీరు కాత్యాయిని కాదుగదా! ఈ వాక్యం ఇలా వుండాలి...'

కోదండం టైము చూసుకున్నాడు.

9 50 అయింది. పది గంటలకల్లా ఆఫీసులో వుండకపోతే ఆఫీసరు పంక్చుయేషన్స్ కూడా లేకుండా చర్మాన్ని చీల్చి చెండాడుతాడు. "అమ్మా! నా భాష నా బామ్మర్దికి అర్ధమవుతుంది. అంతకంటే శుద్ధంగా రాస్తే వాడు నా ఒంట్లో బాగోలేదేమోనని కంగారు పడి పరుగెత్తుకు వస్తాడు. నాకు ఆఫీసుకు టైమవుతోంది. మన్నించండి", అంటూ ఫైళ్ళు పట్టుకుని పరిగెత్తాడు కోదండం!

ఆవిడ ఒకసారి ఈ మనుషులంతా ఇంతే నన్నట్లు చూసి బాబిగాడికి అ ... ఆవు... ఈ ... ఈగ అని చెప్తోంది.

బయట చిచారపడనుడు "రచయిత్రి గారు మీరు ఇలా ఒకే ఇంట్లోనే ఇంతసేపు అక్షరాలు దిద్దిస్తుంటే మిగతా చందాదారుల విషయం ఏం చేస్తారు? అని అడిగాడు. అప్పటికి ఆవిడ స్పృహలోకి వచ్చి "అవునుష్మీ" అని "వస్తానండీ" అని కాత్యాయనికి చెప్పి "ఉంటారా బుజ్జికన్నా! బాగా చదూకో!" అని బుగ్గగిల్లి ముద్దుపెట్టుకుని వెళ్ళిపోయింది.

(52వ పేజీ చూడండి)




టిట్ బిట్



మా తాతగారికి
తొంబయ్యేనిమిదేళ్ళు.
ఆ వయసులో కూడా
ఆయన తల్లో తెల్ల
వెంట్రుక కనిపిస్తే వొట్టు.
[illegible]

— రవణ

## (49వ పేజీ తరువాయి)

ఆమె వెళ్ళిపోగానే ఆయన లోపలికి వచ్చి ఎవర్నీ మాట్లాడొద్దని సైగచేసి కరక్టుగా రెండు నిమిషాలు తలొంచుకుని మౌనంగా నిల్చుని వెళ్ళిపోయాడు. కాత్యాయిని గేటుదాకా వెంబడించి అడిగింది ఏమిటి విషయమని!

ఆయన కళ్ళలో నీరు గిర్రున తిరుగుతుండగా —" మీకు తెలుసుగదమ్మా! మహామనీషి, హృదయకవి పోయారుగా ఆయనకి మా పత్రిక తరఫున శ్రద్ధాంజలి" అని వెళ్ళిపోయాడు.

కాత్యాయనికి కూడా ఆ కవిగారిని తల్చుకుంటే దుఃఖం వచ్చింది. మళ్ళీ ఎన్ని జన్మలెత్తితే అలాంటి కవిత్వం వినగలం అనుకుంది. చెమ్మగిల్లిన కళ్ళని కొంగుతో అద్దుకుని లోపలకు వెళ్ళబోతోంటే నలుగురైదుగురు మగరాళ్ళ గుంపుగా వచ్చారు. ఒకమ్మాయి కూడా వుంది అందులో!

"మేం కొన్ని జోకులు చెప్తాం వాటిని మీ ఇంట్లో అందరికి చెప్పండి" అని జోక్సు చెయ్యడం మొదలెట్టి, ఓ అరగంట హహ...హిహి అంటూ చెవుల దాకా నవ్వుతున్నారు. కాత్యాయిని సీరియస్‌గా వాళ్ళని చూస్తోంది. వాళ్ళు నవ్వుని త్వరగా ఆపేసి నవ్వులిగిలి పెట్టేవాళ్ళని ఆడవాళ్ళకి ఆడదాన్ని, మగవాళ్ళకి మగాణ్ణి ఎడిటర్ మాట్లాడి పెట్టనందుకు గుస●సలాడుతూ సెలవుతీసుకుని వెళ్ళిపోయారు.

ఆ తర్వాత ఒకావిడ అతి చొరవగా వంటగదిలోకి ప్రవేశించి కిలో సెనగపప్పు, అరకిలో కారం, కిలో మసాలా ఘనపదార్థం చేసి పెంఘెట్ వెళ్ళిలాయి, పండి, సగంలేని 'ఏయింటే నింపవేయండి వచ్చేవారం దాకా' అని చెప్పి వెళ్ళిపోయింది. ఆ తర్వాత ఇంకో ఆవిడ పంజాబ్ పకోడీలంటూ చేయడానికి ముందుకు రాబోతే అతిలాఘవంగా ఆమెని ఆపి దాదాపు పాతిక రూపాయలు ఆదా చేశానన్న సంతోషంతో పొంగిపోయింది కాత్యాయిని.

సాయంకాలంలోపల రకరకాల ప్రొడక్ట్సు వాళ్ళు వచ్చి వాళ్ళవాళ్ళ అడ్వర్‌టైజ్‌మెంట్సు చెప్పి ఊదరగొట్టేశారు. ఏమిటంటే గోల పత్రికకి బోలెడు డబ్బు పోశామండీ, మీ ప్రొడక్ట్సు అమ్ముడవొద్దూ! "అని బలవంతంగా వినిపించి, అచ్చం అడ్వర్టయిజ్‌మెంట్లలోలా పోజులిచ్చి వెళ్ళిపోయారు.

నాలుగున్నరకి ఓ ముసలావిడ వచ్చి చేతి కర్రని గుమ్మందగ్గర ఆనించి నడిహాల్లో చతికిలబడింది. "ఎవరు మీరు? అనడిగితే పేదరాశిపెద్దమ్మనంది. కంపెనీలో వాళ్ళ బ్రాంచి ఆఫీసువుందట. కథలు చెప్పి పోతానని మూడు చిన్న కథలూ, ఓ పెద్ద కథా చెప్పి, "ఇంకా పిల్లలు స్కూలునించి రాలేదా!" అని అడిగింది. వాళ్ళకి విన్నారి పోన్నారి కథలు చెప్పి పోవాలి. వాళ్ళకి నే చెప్తాలెండి అని ఆవిడకి 'టీ' ఇచ్చి పంపేసింది కాత్యాయిని.

స్కూలునించి పిల్లలొచ్చారు. వాళ్ళందరికీ టిఫిన్లు పెట్టి ఎసరు పొయ్యి మీద పడేసింది కాత్యాయిని.

కాలింగ్ బెల్ మోగింది. 'నాన్నారొచ్చారంటూ' వెళ్ళి పిల్లలు తలుపులీస్తే ఒళ్ళంతా చెమటలాగా, సుమారు అర్ధ నిటారు దేహంతో కోయ దొర నిలబడి వున్నాడు. ఇంటిల్లిపాదినీ రావుండిగి వచ్చి తాండిగి వారఫలం చెప్పించుకుంటే గానీ పోనన్నాడు. తప్పనిసరై అంతా చతికిలబడ్డారు. అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన కోదండం కూడా ఇంట్రెస్టుగా కూర్చున్నాడు. తీరా కూర్చున్నాక చెప్పిందే అందరికీ మార్చి మార్చి చెప్పాడు. "గ్రహబలం బాగుంది ఎదురు చూసిన కార్యాలు జయప్రదమవుతాయి. 18, 19 తేదీల్లో ప్రయాణాలు, తప్పవు" అన్నాడు.

"ఖరే మా ప్రయాణం 27న పెట్టుకున్నామమే" అంది పెద్దమ్మాయి కొంటెగా. "ఆ ప్రయాణం గురించి వచ్చేవారం చెబుతాను" అన్నాడు కోయదొర గంభీరంగా.

"మీరు చెప్పేదేమిటి? ఎప్పుడు టిక్కెట్లు రిజర్వు చేయించుకుంటే అప్పుడే ప్రయాణం!" అంది పెద్దమ్మాయి.

"ష్! వూరుకో" అంటూ కూతుర్ని మందలించింది కాత్యాయిని.

"ఏందుకు ఏసోదాంతో కాలక్షేపం చేస్తారు" అన్నాడు కోయదొర. అది వినగానే బాలిగాడు పాతాం మొదలెట్టాడు. "అమ్మా! ఈ రోజు టూందీ వేస్తానని ప్రామిస్ చేశావు గదే!" అంటూ 'రచనా వ్యాసంగంలో వున్నవారికి మంచి ప్రోత్సాహ కాలం" అన్నాడు కోయదొర, డూటిఫుల్‌గా!

"తమరి ఖాంద లెండి, పేపరు దొరక్క ఛస్తుంటే" అన్నాడు కోదండం.

"గవర్నమెంటు ఉద్యోగులకు ప్రమోషన్లు రావొచ్చు"!

"ప్రమోషన్లా పాడా! ఈ రోజు గంట ఆలస్యమైనందుకు ఒక ఇంక్రిమెంటు కట్ చేయబోయినంత పనైంది, ఇంతకీ మీరెవరు? సూటిగా అడిగాడు కోదండం!

"ఆవార్య డింగులకా కోయదొర! గోంపత్రిక నించి" అంటూ వడి వడిగా లేచి వెళ్ళిపోయాడు కోయదొర.

"ఏమే! ఇంకా ఏవైనా శీర్షికలున్నాయా! ఇవాళ్టికి ఐపోయాయా!" అడిగాడు కోదండం.

బొత్తిగా సత్తువ కోల్పోయిన కాత్యాయిని బదులు చెప్పలేదు.

*



కప్

కుమారి బెంగగా చెప్పింది. "డాక్టర్ గారూ. నాకో కొత్త జబ్బు పట్టుకుంది. ఓ కప్పు టీ కానీ, కాఫీ కానీ తాగితే... ఒళ్ళు తెలీకుండా పక్కన ఎవరుంటే వాళ్ళని ముద్దులు పెట్టేస్తున్నా. దీనికి మందు మీరే ఇవ్వాలి."

"తప్పకుండా. ముందు ఈ కప్పు కాఫీ తాగు " అంటూ ఆనందంగా చెప్పాడు.

పెరుమాండ్ల శ్రీదేవి
(హన్మకొండ)

* * *

### ఏడడుగులు

"పంతులుగారూ. పెళ్ళయిన తరువాత ఏడడుగులు నడిపిస్తారు ఎందుకు?"

"కాళ్ళ తిమ్మిర్లు తగ్గటానికి నాయనా"

దిట్టకవి శ్రీధర్ (పేరుపాలెం)



### పాపం

'ఛీ! ఛీ! నవీన్ ఓ ఓంగొల్యార్‌కి వాడు 'అఫెయిర్' అంటగడతారేంటి? మా కజిన్‌తో ఇంటికి వచ్చాడు. ఒక్కసారిచ్చి మాట్లాడాను. దానికే ఇంత గోలా... బాబోయ్! కజినా అతనితో ఫ్రెండ్‌షిప్ చేస్తే పూరంతా చెప్పేస్తారు" అని కట్టె విరిచినట్టు చెబుతోంది శిల్పా శివాన్.

పాపం! అద్దీ మాసే నవీన్ పడిపోయుంటాడు...!

సాగరిక

